**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎరాజశేఖర్ రెడ్డి**

**రిట్ పిటిషన్ నెంబరు.69/2015**

**ఉత్తర్వు:**

భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 226 క్రింద, అనంతపూర్ జిల్లాలోని , ఉరవకొండ గ్రామం మరియు మండలాలో ఉన్న , పిటిషనరు యొక్క చౌక ధరల దుకాణం ' నెంబరు .15కు, 2015, జనవరి నెలకు సరకులను విడుదల చేయనందున , నాల్గవ ప్రతివాది చర్యలను ప్రశ్నించుచూ , ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది.

తదుపరి ఉత్తర్వులు వరకు , తన చౌక ధరల దుకాణం అనుమతి పొడిగించుచూ , తేది.21-12-2010 డి.డిస్.డి.1సి.ఎస్./2416/2008 ద్వారా, అనంతపురం జిల్లా ఉరవకొండ గ్రామం మరియు మండలంలోని దుకాణం నెంబరు .15, కొరకు, తాను, చౌకధరల వ్యాపారిగా రెండవ ప్రతివాదిచే నియమించబడినట్లు, కానీ జులై నెల 2015 సంవత్సరమునకు ప్రతివాదులు తన చౌకధరల దుకాణంనకు సరుకు విడుదల చేయుట లేదని , పిటిషనరు యొక్క కేసు .తద్వారా వ్యధితుడై , ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలైనది.

పిటిషనర్ యొక్క విద్యావంతుడైన న్యాయవాదిని , మరియు విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది , వాదనలు వినినాము.

అనంతపురం జిల్లా , ఉరవకొండ గ్రామం మరియు మండలంలోని చౌక ధరలను దుకాణం నెం .15 పిటిషనరు చెల్లదగిన అధీకృతము పిటిషనరు కల్గియుండుట వలన , తన చౌక ధరలను దుకాణానికి ,

చెల్లదగిన మరియు కొనసాగుతున్న అధీకృతము కల్గియున్నంత వరకు పిటిషనరు యొక్క చౌక ధరల దుకాణమునకు, మూడు మరియు నాల్గవ ప్రతివాదులు సరకు సరఫరా చేయవల్సిందని ఆదేశించబడినారు.

పై ఆదేశముతో, రిట్ పిటిషన్ పరిష్కరించబడినది . ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు. ఆ క్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

*ఎ. రాజశేఖర్ రెడ్డి, న్యాయమూర్తి*

తేదీ:07.01.2015